క్లుప్తంగా

మోదమాంబ జాతరకు ధర్మశ్రీకి ఆహ్వానం



మాజీ విప్ ధర్మశ్రీకి ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఉత్సవ కమిటీ

మాడుగుల రూరల్: కె.జె.పురంలో వచ్చే నెల 4వ తేదీన జరిగే మోదమాంబ జాతరకు మాజీ విప్ కరణం ధర్మశ్రీని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం గాజువాకలో ఆయన స్వగృహంలో ఉత్సవ కమిటీ చైర్మన్ భీశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు రాపేట రాజశేఖర్, కార్యదర్శి హరిబాల, నీటి సంఘం అధ్యక్షుడు రాపేట జోగినాయుడు, నాయకులు పాలకుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని ఆయన స్వగ్రామం పరవాడ మండలం వెన్నలపాలెంలో కలిసి జాతరకు సాదరంగా ఆహ్వానించారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మి

నాతవరం: మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల ఒకటిన 99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులతోపాటు తాగు నీటి వనరుల క్లోరినేషన్ చేయాలన్నారు. ఎంపీడీవో రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బుచ్చెయ్యపేట: వడ్డాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం 140 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు పుస్తకాలు పంపిణీ చేశారు. కళాశాలలో అదనపు తరగతి గదుల భవనాలు, సభా వేదిక, లైబ్రరీ, గ్రౌండ్ అభివృద్ధి, హాస్టల్ సదుపాయం, సైకిల్ స్టాండ్, తదితర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, అధ్యాపకుడు నరసింహులు వినతి పత్రం అందించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, నాయకులు దాడి సూరి నాగేశ్వరరావు, దొండా సన్యాసిరావు, సరేష్, గేదెల సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దళిత కాలనీల్లో అపరిశుభ్రంగా కాలువలు

- జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు అప్పలరాజు

రోలుగుంట: దళిత కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఎం.అప్పలరాజు కోరారు. మంగళవారం బి.బి.పట్నంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళిత కాలనీల్లో కాలువలు శుభ్రం చేయలేదన్నారు. కాలనీ వాసులందరికీ గృహాలు లేక బాధలు పడుతున్నారన్నారు. మంచినీటి సౌకర్యం లేదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు పాల్గొనకపోవడం శోచనీయమన్నారు. గృహాలు లేని వారి నుంచి ఆర్ఐ



అధికారులకు వినతపత్రం అందజేస్తున్న దళిత నాయకుడు వీరన్న

రామ్మూర్తి వినతిపత్రాలు స్వీకరించారు. వీఆర్వో రాజులమ్మ, కొత్తకోట వార్డెన్ రాము పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

దేవరాపల్లి: దళితుల సమస్యలు సత్వర పరిష్కారా



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పలరాజు

నికి కృషి చేస్తామని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.అప్పలరాజు తెలిపారు. మంగళవారం కాశీపురంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా దళిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ఆర్ఐ ఎస్.సతీష్, పంచాయతీ సెక్రటరీ ఆర్. సత్యవతి, వీఆర్వో అప్పారావు పాల్గొన్నారు.

చోడవరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చోడవరం: పట్టణంలోని ఎస్ఆర్జీఎస్ నిధులతో చేపట్టబోయే పలు సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 20 కోట్లతో అంతర్గత సీసీరోడ్లు, బీటీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మొదటి విడతగా రూ. 10 కోట్లు విడుదల కానున్నాయని, ఈ నిధుల్లో మండలానికి రూ. 2 కోట్లు చొప్పున, చోడవరం పట్టణానికి రూ. 2 కోట్లు కేటాయించామన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు, ప్రతీ వీధికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. గోవాడ సుగర్స్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గూనూరు



టీచర్స్ కాలనీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మల్లునాయుడు, యువజన నాయకుడు సకురు కోటేశ్వరరావు, ఎంపీటీసీ పెట్రెడ్డినాయుడు, వార్డు మెంబరు టి. శ్రీను, టీడీపీ పట్టణాధ్యక్షుడు దేవరపల్లి వెంకటఅప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం ఈవోగా బాలదొర



బాలదొరను అభినందిస్తున్న ఎంపీడీవో, కార్యదర్శులు

మాకవరపాలెం: మేజర్ పంచాయతీ ఈవోగా బాలదొర నియమితులయ్యారు. తామరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బాలదొరకు గ్రేడ్-1 ప్రదోన్నతి కల్పించి మాకవరపాలెం ఎగ్జిక్యూటివ్ అధికారిగా నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో విధుల్లో చేరిన బాలదొరను మంగళవారం పంచాయతీల కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు. ఎంపీడీవో చంద్రరావు, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలల్లో డిప్యూటీ డీఈవో పరిశీలన

రోలుగుంట: మండలంలో పలు పాఠశాలలు, అంగన్‌వాడీ, భవిత కేంద్రాలను యలమంచిలి డిప్యూటీ డీఈవో పి.అప్పారావు మంగళవారం సందర్శించారు. స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈవోలు జానుప్రసాద్, జగ్గారావులతో సమావేశమయ్యారు. విద్యార్థుల సంఖ్య, ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ తదితర విషయాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక ఎంపీపీ పాఠశాల, ఇక్కడ అంగన్‌వాడీ భవిత కేంద్రాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శరభవరం పాఠశాలలో విద్యార్థుల వర్కుబుక్‌లను, నోట్‌బుక్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొంతల జెడ్పీ



శరభవరంలో విద్యార్థుల వర్కుబుక్‌లు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

ఉన్నత పాఠశాలలో నాడు-నేడు నిధులతో చేపట్టిన తరగతి గదులను పరిశీలించి హెచ్ఎం కె.రాజుకు పలు సూచనలు చేశారు.

చదువుతోనే ఉన్నత లక్ష్య సాధన

- టెన్త్ టాపర్లకు పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు అభినందన

కె.కోటపాడు: చదువుతోనే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని నన్నయ యూనివర్సిటీ పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. చౌడువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు పాచిల లోష్ణవి, తరుణ్, కృష్ణంరాజులకు రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందించి సన్మానించారు. వీటిని గ్రామానికి చెందిన దాత జి.నరసింహరాజు సమకూర్చారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నరసింహరాజు ఆర్థిక తోడ్పాటునందించడంతో పాటు చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతీ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావడంతో



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న పూర్వ వీసీ ముర్రు, దాత నరసింహరాజు

పాటు బాగా చదువుతున్న వారిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా మిగిలిన విద్యార్థుల్లో పోటీతత్వాన్ని నింపిన వారు కాగలరని అభిప్రాయపడ్డారు. ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో దాట్ల చంద్రశేఖర్ వర్మ, ప్రధానోపాధ్యాయులు బి.సన్నిబాబు, పద్మావతి, రొంగలి నాగేశ్వరరావు, కామేశ్వరరావు, ఉపాధ్యాయుడు అడిగర్ల సత్యంనాయుడు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికడదాం

మాడుగుల: మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి నేటి యువత చైతన్యవంతం కావాలని సీనియర్ న్యాయవాది శ్రీనాథు ప్రసాదరావు తెలిపారు. మానవ అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవయవాలు అమ్ముకోవడానికి, సెక్స్ వర్కర్లగా, బానిసలుగా చేయడానికి, యాచకులుగా మార్చడానికి మానవ అక్రమ రవాణాయే కారణమన్నారు. విదేశాల్లో ఉద్యోగాల పేరిట నమ్మించి మోసం చేస్తున్నారని, వీటిపై ముందుగా మన విదేశాంగ శాఖను సంప్రదించాల



మాట్లాడుతున్న న్యాయవాది ప్రసాదరావు

న్నారు. విద్యావంతులు ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎస్ఐ దామోదరనాయుడు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, కోర్టు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లంపీస్కిన్ నివారణకు ప్రత్యేక దృష్టి

- పాయకరావుపేట పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసరావు



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏడీ శ్రీనివాసరావు

నాతవరం: పశువుల్లో లంపీస్కిన్ వ్యాధి నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని పాయకరావుపేట పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. ములపూడి గ్రామ సచివాలయంలో మంగళవారం ఆయన ఆ శాఖ మండల అధికారులు, గోపాలమిత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లంపీస్కిన్ సోకిన పశువులకు సకాలంలో వైద్య అందించేందుకు క్షేత్రస్థాయిలో మందులు సిద్ధంగా ఉంచామన్నారు. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీవాలకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వచ్చే నెల నుంచి వ్యాక్సిన్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రధానంగా ఆడ పెయ్యి జన్మించేందుకు కృత్రిమ గర్భోధారణ ఇంజక్షన్లు గోపాలమిత్రులు వేస్తున్నారన్నారు. తక్కువ పెట్టుబడితో అధికంగా పాల ఉత్పత్తి పెంచేందుకు సంకర జాతి పశువులను వృద్ధి చేస్తున్నామన్నారు. గునుపూడి, శృంగవరం, నాతవరం పశు వైద్యశాలలకు పశు వైద్యాధికారులను సర్దుబాటు చేస్తున్నామన్నారు. అనంతరం గోపాలమిత్రులు ప్రధాన సమస్యలను ఏడీ దృష్టికి తీసుకెళ్లారు. గోపాలమిత్రులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లాడ వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరకు ఎరువులు అమ్మితే చర్యలు

బుచ్చెయ్యపేట: విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు చేయడమే కాక సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి భాస్కరరావు తెలిపారు. మంగళవారం వడ్డాదిలో వాసవి ట్రేడర్స్ షాపును ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ విక్రయానికి ఉంచిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను పరిశీలించారు. వాటి తయారీ, కాల పరిమితి, బ్యాచ్ నంబర్లను నిశితంగా పరిశీలించారు. కొన్ని రకాల శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగులు మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



మందులను తనిఖీ చేస్తున్న ఏవో భాస్కరరావు

షాపు ముందు ధరల పట్టికతోపాటు మిగిలిన స్టాక్ వివరాలు బోర్డులో నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు సమయంలో తప్పని సరిగా బిల్లులు పొందాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బుచ్చెయ్యపేట: విద్యుత్ లైన్లలో మరమ్మతుల దృష్ట్యా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వడ్డాది శాఖ ఏఈ రాజు తెలిపారు. బంగారుమెట్ట లైన్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బుచ్చెయ్యపేట లైన్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడి అవతారమెత్తిన ఎంపీడీవో

నాతవరం: రోజువారీ విధుల్లో బిజీబిజీగా ఉండే ఎంపీడీవో జాగరల రాంబాబు కాసేపు ఉపాధ్యాయుడి అవతారమెత్తి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంగళవారం మాధవనగరం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ హాజరు రిజిస్టరును మధ్యాహ్న భోజనం తయారు చేసే సామగ్రి నాణ్యతను పరిశీలించారు. ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఐదో తరగతి గదిలో లెక్కలు బోర్డుపై వేసి సులభ పద్ధతిలో వివరించారు. ప్రధానంగా చేతిరాతపై సాధన చేయాలని సూచించారు. చదవడం, రాయడంలో వెనుకంజలో ఉన్న కొంతమంది విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తర్వాత గ్రామ వీధుల్లో పర్యటించారు. వల్సంపేట సచివాలయంలో ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.



బోర్డుపై రాస్తున్న ఎంపీడీవో రాంబాబు